# మేడిపండు

హాల్లో ఫోన్ మోగింది. ఇల్లాలు సబిత ఫోన్ ఎత్తి " హల్లో " అంది.
" వదిన బాగున్నార "
" ఆ పల్లవి,అంతా బాగేనమ్మ "
" తమ్ముడు బాగున్నాడా "
" ఆయనకేం బాగానేవున్నడు "
" ప్రాక్టీస్ ఎట్లా నడుస్తుంది "
" ప్రాక్టీస్‌కేం బాగానే నడుస్తుంది. అవును ప్రీతి ఎలావుంది. బాగా పొడుగు అయిండొచ్చు. దానిని చూసి మూడేండ్లు కావొస్తుంది. రెండవ బర్త్‌డే కే కదా మేమక్కడున్నది. స్కూల్లో చేరిపించారా ?"
" లేదు నాలుగేండ్లు నిండాలి అంటున్నడు మీ అన్న "
" ఆటలు పాటలు గడవనీయి. ఎవరన్నరాంగ బంగారం పంపిస్త దానికి చైన్ చేయించు "
" చేయిస్తంకాని ఏం లాభం నీఇంటికైతే రాదుగ "
" నా ఇంటికి అయితేనేం నా అక్కింటికైతేనేం "
" ఎట్లా చెపుతాం ఇప్పటి కాలం పిల్లల గూర్చి. నీవె మామాట వినవైతివి. ప్రేమ వెళ్లి అని కూర్చుంటివి. నయం మంచి సంపాదన పరుడె. అదెవరిని ఎన్నుకుంటదో చెప్పలేం " అంది సభిత.
" అదేం వెతుక్కో అక్కరలేదు అది అపరంజిబొమ్మ. దాన్నె వెతుకుంటు వస్తరు. అన్నయ్య లేరా " అంది పల్లవి.
" ఉన్నారు. పిలుస్త. ఆఫీసుకు తయారు అవుతున్నరు. ఏమండి పల్లవి ఫోను " అంటు పిలిచింది.
" వస్తున్న " అంటు వచ్చి ఫోన్ అందుకున్నడు. సగం పెట్టి వదిలిన గుండీలను సబిత పెడుతు భర్త బొజ్జను తాకింది.
" హల్లో " అంటు వంశి పొట్టను ఓసారి వెనక్కులాగి వదిలాడు. ఈలోపల ఫోన్ కట్టయింది.
" కట్టయిందా. మళ్లీ తానే చేస్తదిలే " అంది సబిత శృంగారంగా చూస్తు.

"ఎం మొక్కో ఏమోపనికిమాలిన మొక్కు అంటు గునిసిండు.

"అట్ట అనకండి అపచారం, కళ్లుపోతయి" అంటు ముందుకు నడిచింది, వెనకాలబాబు

"అసలు ఆగుండంవైపు ఓసారి చూడు. నీళ్ల ఎట్టావున్నాయో అందులో మునగాలా. అ అంచులపొంటి ఓసారి చూడు. మూత్రం పోసిన గుర్తులు, వాకిట్లో గొబ్బెమ్మల్లా ఆముద్దలు! ఛా నీకెమన్న బుద్ధివుందా?" అంటు అరచినంత పనిచేసాడు. "వాటిని చూడొద్దు. గుడిగుండం అంతే" అంది నిక్కచ్చగ తననిర్ణయాన్ని ప్రకటిస్తూ.

"నిన్ను మార్చడం నాతరంకాదే" అంటు నుదురును చేత్తో తాకుకున్నడు రామరాజు.

" నీభక్తి నీఇష్టంకాని బాబుగాన్ని నీలాగ తయారు చేస్తున్నవు. నీవు రార బాబు సత్రంలో చేదువుగాని" అంటు బాబును రమ్మని సైగచేసాడు.

"అవును ఆనీళ్లు బాగలేవా  చెంపలేసుకో.నీకోసమెరా తండ్రి రా" అంటు బాబు చేయిపుట్టుకుని గుండంవైపు నడిచింది. ఏం అనలేక రామరాజు బొమ్మలా నిలుచుండి పోయాడు. తాను చదువుకున్న చదువు ఎందుకు పనికి రాలేదు. తన పంతులు పని ఆమె ముందు నిల్వలేక విచారిస్తు సత్రం వైపు నడిచాడు.

అది సంగతి ఆరోజు ఆనీటిలో మునగడంవల్లా ఈ జాండీస్, మనస్సులో భార్యను తిట్టుకున్నాడు. ఈగండం గట్టెక్కేది ఎట్లనో అని ఆలోచిస్తున్నపుడు డాక్టర్ అన్నమాటలు పదెపదె గుర్తురాసాగాయి.

వంశీ ముఖంలో చిరునవ్వు పూసింది. ఆ నవ్వు ఆమె కళ్లలోకి మేఘాల్లా వయనించి, తాకగ ఎద పొంగింది. వంశీ కాసేపు భార్యనే చూస్తుండిపోయిండు.

" ఎంతైన పల్లవి అదృష్ట వంతురాలె. మంచి మొగుడినె ఎన్నుకొంది " అంది సభిత.

వంశీ మనసులో పల్లవి పెండ్లి చూపులు కదిలినయి.

" పల్లవి తొందరపడకు. చదువుకు చదువుంది అందానికి అందంవుంది.

కో అంటె కోటి మంది. నేను చూస్తగా నాకు వదిలేయ్' చిరునవ్వుతో చూస్తు అన్న.

పంతులుకు ఇస్తే అన్నం-బట్టతో సరిపెట్టుకునే ' అన్న.

" ఇంకేం కావాలన్నయ్య ఆ రెండే ముఖ్యంకదా?"

" అంతే కాదే అంతకంటె ముఖ్యమైనయిగూడ ఉంటయి "

" నా పెండ్లి జరుగుతుంది ఆగదు " అంది పల్లవి.

' నాన్నగారి బ్యాంక్ బ్యాలెన్స్ ఎంతో మంచికట్నం ఇస్తే మంచి మొగుడొస్తడు! అన్న.

" కట్నం లేకుంటనే పెల్లి చేసుకుంట " అంది నవ్వుకుంటు.

' ఎవరినైన ప్రేమించినవా ఏంది? కొంపతీసి ' దాని ముఖంలోకి సూటిగాచూస్తు అన్న.

' అవునన్నట్టుగా చూసింది.' అప్పుడు ఆమె కనురెప్పలు టపటప కదిలినయి. పెదవుల మీద నవ్వుల అలలు కదిలినయి.

' ఏయి సభి ఇటూరా. ఈమెను చూడు.'

సభిత రెండు కాఫీ గ్లాసులతో వచ్చి నిలుచుంది.

'ఇంతకి ఎవరు పల్లవి' అడిగింది సభిత.

" మా క్యాంపస్‌లోనే వుంటడు "

' అచ్చా. ఇంకేం ముందు పల్లవికి కాఫీ ఇవ్వు ' అన్న.

" కాఫీ ఏమిటి నోటి నిండా పంచధార పోస్తాను." అంది సభిత.

" ముందు కాఫీ అయితే ఇవ్వు "

కాఫి అందించింది. కాఫీని సప్పరించి.

" ఇందులో షుగర్‌వేయలేదొదిన " అంది కళ్లు మూస్తు తెరుస్తు.

" అయ్యో మీ అన్నయ్య పిలవగానె వచ్చేసిన, తెస్త " అంటు వంటింట్లోకి వెళ్ళి షుగర్ టిన్, చెమిచలు తెచ్చి పల్లవి నోట్లో చెమ్చెడు, కాఫీలో చెమ్చెడు వేసి భర్తవైపు మళ్లింది.

' నా కాఫీలో వుందిలేవోయ్ ' అన్న నవ్వుతు.

" షుగర్ వేసేటప్పుడె మీరు పిలిస్తిరి. ఒకదాంట్లోనే వేసి అట్లాగే వచ్చేస్తి" అంది తీయగ.

" సరేగాని అసలు సంగతి చెప్పు" అంది సభిత.
" చెప్పానుగా "
" అంటె డాక్టర్ పూర్తి అయిందన్నమాట "
" హౌస్ సర్జన్ కూడా అయిపోయింది. జేబులో హెచ్-1, వీసా కూడ ఉంది" అంది స్థిరంగా.
" ఓఫ్ ఇంకేమి తదాస్తు అనాల్సిందే " అంది సభిత ఆనందంగ. ఆడబిడ్డ పెండ్లి అయితే తమ బరువు తగ్గుతుందని తలుచుకుంటు.
" డాక్టర్! కట్నం ఎంతో " అంది మళ్లీతానే సభిత.
" దీన్నియ్యడమె మహా ఎక్కువ ఇంకా కట్నం కూడనా? అదే ఓ దీపం" అన్నడు వంశి.
" ఇంతకి అతను తన అభిప్రాయం చెప్పాడా?"
" ఏనాడో చెప్పాడు. కాని మన కులం కాదు అన్నయ్య " అంది మెల్లగ.
వంశీని మౌనం ఆవరించింది శబ్దం లేని అవలింత. వొచ్చి కళ్లల్లో నీళ్ల తెచ్చింది. సభితకు ఎంతోచలేదు. చూపు నేలమీదుంచుంది. కనురెప్పలు తెరిచిన తలుపుల్లా ఉండిపోనయి కాసేపు.
" సరె ఓ సారి మనింటికి తీసుకుర అంది " సభిత మౌనాన్ని చేధిస్తు. పల్లవి అక్కడినుండి కదిలి, టెబుల్‌మీది బ్యాగ్ అందుకుని అందులోనుండి ఓ ఫోటో తీసి వదిన చేతిలో వుంచింది. సభిత పోటోనే చూస్తు-నోరు తెరిచి, 'ఇతనేనా' అని కళ్లతోనే అడిగింది.
'అవును' అన్నట్టు పల్లవి కళ్లను మూసి తెరిచింది. తాను చూసిన ఆ ఫోటోను భర్త చేతిలో వుంచి ఆయన ముఖ కవలికలను చదవసాగింది. తన అసంతృప్తిని ఓగుటకలాగ మింగుతు మనిషి పొట్టిగా ఉన్నడు. నల్లని రంగు, చిన్న కళ్లు.
' పేరు ' అన్నడు అయిష్టత బయటపడకుండా జాగ్రత్తపడుతు.
" శ్రీరాములు " నచ్చినవాని పేరు చెప్పేటప్పటి చూపుతో.
' నీకు ఇతను నచ్చిండా ' అన్న అనుచుకున్న అనుమానం గొంతు నుండి తన్నుకురాగ
'నచ్చిండన్నట్టు' తలాడించింది.

" కొంత మౌనం తరువాత ఏరకంగా నీకు తగడమ్మ" అంది సభిత. చెప్పలేక చెప్పలేక చెప్పింది. తప్పదన్నట్టు.

" మనిషికాదు వదిన చూడాల్సింది. మనసును చూడాలి. మంచి జెంటిల్‌మెన్, నిజాయితిపరుడు " అంది పల్లవి.

వింటు కూర్చున్నం.

' ఎంత చదువుకున్న ఎంత మంచివాడైన, కులం మతం వొదిలేయి ఈడుజోడు కూడా వుండాలిగ, అని మనసు పదె పదె కోరుతువుంది. ఆమెకు అతనికి ఎక్కడ కుదరని వ్యవహారం. అతను ఎట్లా నచ్చొచ్చు. మనుస్సు అంటది ఒకరి మనస్సు పూర్తిగా మరొకరికి ఎట్లా తెలుసు. ఇప్పుడో తీరుగ వుండొచ్చు. కొంత కాలం తరువాత మరో తీరుగ మారొచ్చు. మనసును ఎవరు నమ్ముతరు. ఇకపోతే రూపం ఇద్దరికి ఏమాత్రం పొందికేలేదు. తెల్లని పావురం ముక్కుకు జీడిగింజ! ఎందుకో నా మానస్సు అస్సలు వొప్పుకోవటం లేదు. అమ్మ నాన్న ఒప్పుకుంటర అని ' మనస్సులో మసలుతుంది. కాని ఎలా చెప్పడం.

'అంతేనా' అన్న చివరిసారిగా.

" అంతే " అంది.

" ఏదో కాలేజీ ప్రేమ, కాలేజీతోనే ఆగి పోతుంది. ఆలోచించి, నీకు తగిన జోడిని మేం చూస్తాం " అంది సభిత భరోసాగా చూస్తు.

" అన్ని ఆలోచించే చెపుతున్న వదిన " అంది.

" అత్త మామలకు తెలుసా " అడిగింది సభిత.

" లేదు " అన్నట్టు తల అడ్డంగా ఆడించింది.

" నేను చిన్నపిల్లను కాను నేనొందో నాకు తెలుసు. నాభవిష్యత్తు, నేను కూడా ఆలోచించుకోవాలిగ" అంది.

' మంచిది పల్లవి ఈవిషయంలో ఎక్కువ చెప్పలేం ' అన్న.

" నిర్ణయం తీసుకున్నాక చెపితే ఏంమొస్తది" అన్నది సభిత.

' మంచిది నేను అమ్మనాన్నతో మాట్లాడుత ' అన్న.

'సరె' అన్నట్టు తలుపింది పల్లవి.

ఆ తరువాత అమ్మనాన్నను పిలిపించిన. అమ్మ ఎదబాదుకుంది. నాన్న

తలపట్టుకుండు. పల్లవి పట్టువిడవలేదు.

రిజిష్టార్ ఆఫీసులో పెళ్ళి జరిగింది. వాళ్ల పెండ్లికి సీనియర్ జూనియర్ విద్యార్థులు, ముగ్గురు నలుగురు ప్రొఫెసర్స్. మా ఇంటి నుండి సభిత హాజరైనరట ఎందుకో నాకు మాత్రం పోబుద్ధికాలేదు.

మరో రోజు సాయంత్రం వేళ వంశి ఇంకా ఆఫీసు నుండి రాలేదు.

*

ఫోన్ లాంగ్ బెల్ మోగింది. ఫోన్ అందుకుని "హాల్లో" అంది సభిత.

"వదిన "

" బాగున్నావ పల్లవి "

" బాగానే వున్న"

" పొద్దంతా ఇంట్లోనే వుండడంవల్ల పొద్దుపోవటం లేదు "

" అదేమిటి హాస్పిటల్ వెళ్లడం లేదా "

" లేదు. నెలైంది "

" ఎందుకని "

" ఆయన వద్దు అన్నడు. నా ఒక్కరి సంపాదన చాలు నీవేమి పనిచేయొద్దు అన్నడు. ఇప్పుడు ఆయనకు పెద్ద మొత్తమే చెల్లిస్తువున్నరు." అంది.

" అయితే మాత్రం "

" అదంతే "

" ఈ మధ్య ఆయన చాల మారిపోయిండు వదినా తలతోక లేని మాటలు. ఒక్కొక్కసారి ఏం మాట్లాడుతున్నడో అర్థం కావడం లేదు. నేను బయటికివెళితే అందరు తినేటట్టు చూస్తున్నరట. తననేమో నీగ్రోను చూసినట్టు చూస్తున్నరట. వీకెండ్స్ ఎటన్న వెడదాము అంటే నొ మనం కల్సి ఎక్కడికి వెళ్లొద్దంటడు. "

" ఏమైందతనికి "

" అదే తెలియడం లేదు "

" ఈ మధ్య చాలా వేధింపులు మొదలు పెట్టిండు." ఆయన మాటలు మనస్సులో కదిలాయి. ఇండియాలో ఉన్నప్పుడు ఎవరెవరిని ప్రేమించావు. ఇంత అందగత్తెవు నిన్ను ఎవరు వొదులుతరు. యూనివర్సిటిలో నిన్ను

ఇంకెవరు ఎవరు ప్రేమించలేదా? నీ అందాన్ని చూసి ఎంతోమంది నిన్ను కోరుండవచ్చు. నీవు ఎవరితోను సినిమాలకు శికార్లకు వెళ్లలేదా? అడిగింది గుర్తొచ్చింది. దు:ఖం తన్నుకరాగ తమాయించుకొని.

" ఇద్దరు ఒకే క్యాంపస్‌లో చదివారు కదా. ఒకరిగురించి ఒకరు ఆ మాత్రం తెలుసుకోలేదా?"

' అంతెకాదు నేను అందంగా లేకపోయినా నన్నెందుకు ప్రేమించినట్టు. నా కంటె అందగాళ్లు ధనవంతులు ఉండిరికదా? ఓసారి ఓరిసార్ట్‌కు వెళ్లినము, అక్కడి వాళ్లు అందరు మా వైపే చూస్తువున్నరు. కొందరు కెమెరాలు నావైపు తిప్పారు. అది చూసి వెంటనే పోదాంపదా ' అని ఇంటికి తీసుకొస్తు ' నీవు చాలా అందగత్తెవు. నీ అందం తగ్గితే బాగుంటదేమో' అంటు నావైపు చూసిండు"

" అంటె " అన్న వెంటనే. మౌనంలోకి వెళ్ళిపోయిండు.

" ఓరి దుర్మార్గుడా " వానికేమో పిచ్చి పట్టినట్టుంది. మానసిక వైద్యునికి చూపించి తెరిపి ఇప్పించాలి " అంది సభిత.

" అది నిజమె, కాని వాడు ఒప్పుకోవద్దు. వాడి వరకు వచ్చిందంటే ఇద్దరి మధ్యన గ్యాపు పెరిగిందన్నమాట అనుకుంది సభిత.

" అమెరికాలోను స్త్రీ అణిచివేతవుందన్నమాట."

" ప్రపంచమంత వున్నట్టుంది. ఈ అణిచివేత విషయంలో ఇండియా కంటె తక్కువేం కాదు.

ఇక్కడ స్త్రీలకు పురుషులకిచ్చె పేమెంట్ ఇవ్వరు. హక్కు విషయంలో సమానత లేదనే చెప్పాలి. ఇక్కడ మగవాని అణిచివేత బాగానే వుంది. ఎక్కడ సంపాదనలో తేడా వుంటదో అక్కడ సమానత్వం సాధ్యంకాదు. ఇక్కడ కూడ అదే వుంది.

" మరొకసారి కాల్‌చేస్తా. అన్నయ్యకు సూసాయగ చెప్పు అంతె " అని ఫోన్ పెట్టేసింది.

*

అన్న వదినలకు నమస్కారాలు.

చిన్నది బాగుంది అని తలుస్తు.

అన్నయ్యా, వదిన కొన్ని మీరు నమ్మలేని విషయాలు చెప్పివుండవచ్చు. కాని అవన్ని నిజం. పెళ్ళి విషయంలో మీ మాట విననందుకు ఇప్పుడు అనుభవిస్తున్న, వాడోక నరరూప రాక్షసుడు. నన్ను సాధించడానికి ముందు నా ప్రాక్టీసును మాన్పించాడు. ఇంట్లో కూర్చొమన్నాడు. బయటికి వెళ్లొద్దని అంక్షలు. సాయంత్రం డ్యూటీ నుండి వచ్చి నాకు ఎవరెవరు ఫోను చేసారో, నేను ఎవరెవరికి ఫోన్ చేశానో చూస్తాడు. ఆ మధ్య ఓ ఇండియన్ కపుల్ మా ఇంటికొచ్చారు. వాళ్ళు నాకు తెలియనే తెలియదు. ఆయనే తీసుకొచ్చాడు. చనువుగా మాట్లాడినందుకు తెగ సాధించాడు. ' వడ్డించేటప్పుడు ఎదురుగా ఎందుకు కూర్చున్నావు.? ఇంతకు ముందు నీకు తెలుసా " అని అడిగాడు. రోజు రోజుకు అతను చాల బాధిస్తున్నాడు. ఇక్కడ ఇద్దరమే కదా తనను అడిగేవాళ్ళేరి. 'నీవు అందెగత్తెవు. నేనేమో ఇట్లా వున్నాను. మనిద్దరం పెళ్ళిచేసుకోవాల్సి లేకుంటే ' అంటు వుంటడు. ' ఇక్కడ నీవు అమెరికా వాళ్లలో కల్సిపోతివి. నన్నెమో ఇట్లా చిత్రంగా చూస్తరు. డాక్టర్‌ను కాబట్టి సరిపోయింది. లేకపోతే అంతా అయోమయంగా వుండేదేమో ' అంటుంటడు. అన్నయ్య నేను ఈయనతో వేగలేను. ఈ శాడిస్ట్‌తో కలిసి బతకలేను. ఇతన్ని కాదని నేను వేరేవుండె పరిస్థితి అంతా మంచిది కాదనుకుంటున్నాను. నేను ఒంటరిగా ఉండగలను. సంపాదించుకోగలను కాని అతను భరించలేక ఇంకా సాధించవచ్చు. ఇక్కడ కిరాయి హంతకులు, ఆడవాళ్లను వేదించే మూఠాలు వుంటాయి. డాలర్లు వెచ్చిస్తే, కాని పనంటు ఏమిలేదు. అందుకే ఎన్ని బాధలు పెట్టినా భరిస్తు వస్తున్నాను.

ఇక నాతోకాని పని!

రెస్ట్ ఇన్‌పర్సన్.

మీ చెల్లెలు

పల్లవి.

*

ఫోన్ మోగింది. పల్లవి ఎత్తింది.

" హాల్లో వదినా "

" ఆఁ "

" నీవు ఫోను పెట్టేయి. నేను చేస్తాను. " అంది పల్లవి.

" సరె " అంటు ఫోను పెట్టేసింది.

నిమిషం తరువాత ఫోనుమోగింది. సభిత ఫోనెత్తి.

" హాల్లో " అంది.

" ఆ వదినా "

" చెప్పమ్మా. అంతా [illegible]నుమా?"

" తమ్మునిలొ ఏమన్న మార్పు "

" అదేం లేదు ఇంకా ఎక్కువైంది " అంది పల్లవి నిట్టుర్చుతు.

" ప్రేమించి పెళ్ళి చేసుకుంటె ఇట్లా అయిపోయె. నాలుగేళ్లు దాటె. ఓ పిల్లా జల్లాలేదు " అంది సభిత అసంతృప్తిగా శ్వాస వోదులుతూ.

" ఈ శాడిస్టుతో ఇంకా పిల్లలు కనడమా. పిల్లలు కాకుండా నేను జాగ్రత్త పడుతున్న " అన్నది పల్లవి.

" అయ్యో ఏమనకుంటె ఏమైపాయె. మరి అతను పిల్లలు కావాలని వత్తిడి చేస్తలేదా " అడిగింది సభిత.

" అదేం లేదు నన్ను పదేండ్లన్న హింసించాల కదా అందుకని ఇప్పుడే పిల్లలేందుకు అంటడు. అదీ ఓఅందుకు మంచిదే అయింది. లేకపోతే ఈ పిచ్చివానికి పిల్లలు పుడితె వాని జీన్స్ వస్తే ఇంకో తరం బాధపడతది. అందుకని ముందే జాగ్రత్తపడుతున్న భార్యను ప్రేమించినవాడే పిల్లలను ప్రేమించగలడు. వాని గుండెలో ప్రేమ అనే ఊటే లేదనుకో. అందుకే విడాకులు తప్పవు." అంది.

సభిత బరువైన శ్వాసను వొదులింది.

ఇండియాకొచ్చి ప్రాక్టీసు పెట్టుకుంట. త్వరలో రాగలను. పాపకు ముద్దులు.

" అతను వచ్చే వేళ అయింది. ఉంటా "

ఫోను పెట్టేసిన శబ్దం.

● మే 2005